నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | ఫిబ్రవరి 13, 2024 | www.navatelangana.com

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కారం : కలెక్టర్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన వినతులు సత్వరం పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కార్యాల యంలో నిర్వహించారు. ప్రజావాణి కార్యక్ర మంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరి ంచారు. ప్రజావాణిలో 63 వినతులు అందాయన్నారు. వినతులు సంబంధిత అధికారులు పరిశీ లించి వెంటనే పరిష్కారం చేయాలని సూచి ంచారు. వినతుల్లో ఎక్కువగా భూములకు సంబం ధించినవి, ఉపాధి, ఉద్యోగం, వ్యక్తి గతం తో పాటు, వివిధ సమస్యలను పరిష్కరించాలని పలువురు అభ్యర్థించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం. మోహన్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధనుంజయ గౌడ్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో ఎంపీడీవో గా పనిచేసి బదిలీపై నారాయణపేట జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో ధనుంజయ గౌడ్‌కు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లా డుతూ ఇన్నాళ్లు తనకు సహక రించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ఎంపీడీవో బదిలీ



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో విధులు నిర్వహించిన ఎంపీడీవో యు కృష్ణారావు సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు.మండలం పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. బాలానగర్ మండల అభివృద్ధి అధికారి ఇంకా ఎవరో తెలియాల్సింది.

కరాటే టోర్నీలో డ్రాగన్ షోటోకాన్ కు పతకాలు

- గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించిన ముగ్గురు విద్యార్థులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన అంతర్జాతీయ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్‌లో జిల్లా కేంద్రానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే స్పోర్ట్స్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు డ్రాగన్ కరాటే డూ మహబూబ్ నగర్ అర్బన్ అధ్యక్షుడు , సీనియర్ కరాటే మాస్టర్ ఎస్ కే.మోసీన్ తెలిపారు.పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో అభినంధించారు. ఈ సందర్భంగా మోసిన్ మాట్లాడుతూ కరాటే టోర్నీ లో అండర్ - 12 లోపు విభాగంలో షాఫియ, అండర్ -14 విభాగంలో లోపు కె. గాయత్రి, అండర్-16 పైబడి విభాగం లో ఆయేషా గ్రాండ్ చాంపియన్ షిప్ లు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా కుమితే లో షాఫియ, మనోవికాస్, ఆయేషా, ఫలక్, మనీశ్వర్, కే. గాయత్రి బంగారు పతకాలు, కె. ఉమేష్ రజత పతకం, ఎండీ. ఇబ్రాహీం, వర్ష శ్రీ, ఎం. ఆదిత్య కాంస్య పతకలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను డ్రాగన్ షోటోకాన్ డూ స్పోర్ట్స్ ఫౌండర్ సాలం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, కరాటే మాస్టర్లు మోసిన్ , ఫహీం అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో వాకర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు సరైన విచారణ, న్యాయం జరగాలి : ఎస్పీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రజల నుండి పోలీసులకు వచ్చే ఫిర్యాదులకు సరైన విచారణ న్యాయం జరగాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడంలో పోలీసు దళం యొక్క గౌరవం , సమర్థతను పెంపొందించే ప్రయత్నంలో తీసుకున్న చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. ఫిర్యాదులను నేరుగా పరిష్కరించడంలో సరైన విచారణ, న్యాయాన్ని నిర్ధారించడంలో అతని నిబద్ధత చట్ట అమలులో అనేక లాభాలుంటాయన్నారు. జవాబుదారీతనం, పారదర్శకత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.కార్యక్రమంలో మహబూబ్‌నగర్. చిత్రరంజన్ ట్రైనీ ఎస్పీ ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలలో చురుకుగా పాల్గొనడం ద్వారా, పోలీసులు చట్టబద్ధమైన పాలనను సమర్థించడంలో తమ అంకితభావాన్ని ప్రదర్శించడమే కాకుండా వారు సేవ చేసే పౌరులలో విశ్వాసం, విశ్వాసాన్ని పెంపొందించగలమన్నారు. కార్యక్రమాల ద్వారా పోలీసులు సంఘంతో బలమైన సంబంధాలను ఏర్పర చుకోవచ్చు, సురక్షితమైన , మరింత సమానమైన సమాజాన్ని సృష్టించేందుకు సహకారంతో పని చేయాలని తెలిపారు. జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దివిటీపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. కురుమూర్తి

నవతెలంగాణ- మహబూబ్ నగర్

డివిటిపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. కురు మూర్తి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ రవి నాయక్ కు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివిటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ఇండ్లలోని 25 కాలనీ 664 నెంబర్ వరుస లో నెల రోజుల నుంచి మంచినీళ్లు రాక కాలనీ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కాలనీలోని మంచినీటి సమస్యపై పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం చేయలేదని చెప్పారు.కొన్ని కాలనీలో మాత్రమే నీళ్లు వస్తున్నా,ఎత్తుగాఉన్న ప్రాంతంలో మంచినీళ్లు రావడంలేదని వివరించారు. ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.దివిటి పల్లి రైల్వే స్టేషన్ నుండి డబుల్ బెడ్ రూమ్ లోకి వెళ్లే దారి పూర్తిగా గుంతలు పడిందన్నారు.ఫలితంగా దివిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే రోడ్డు పునరుద్ధరణ చేయాలన్నారు. అదేవిధంగా రైల్వే వంతెన కింద లైట్లు అమర్చాలని వారు కోరారు.

కాంగ్రెస్‌లో కలవరం

- తెరపైకి కొత్త మోహాలు
- మహబూబ్‌నగర్‌లో రేవంత్‌రెడ్డి తప్పుడు తిరుపతిరెడ్డి
- నాగర్‌కర్నూల్‌లో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్
- పెరుగుతున్న ఆవాహులయ సంఖ్య
- కార్యకర్తల్లో గందర గోళం



కాంగ్రెస్‌లో కలవరం మొదలయ్యింది. మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గాలలో పాటీ చేయడానికి ఉన్నట్టుండి కొత్త మోహాలు తెరమీదకి వచ్చాయి. మహబూబ్‌నగర్ ,నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజక వర్గాలలో ఇప్పటికే టికెట్లు ఖాయమని తిరుగు తున్న మాజీ ఎమ్మెల్యే సీడబ్ల్యూసీ మెంబరు వంశీచంద్‌రెడ్డి, ఢీల్లీ అధికార ప్రతినిధి మల్లురవిల పరిస్థితి డైలమాలో పడింది. ఉన్నట్టుండి మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి, నాగర్‌కర్నూల్‌లో సంపత్‌కుమార్‌ల ఫ్లెక్సీలు వెలియడంతో పాలమూరు రాజకీయాలు ఒకసారిగా వేడెక్కాయి.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ పార్లమెంటు బరిలో అనేక మంది ఆశావాహులు టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో ప్రధానంగా సంజీవ్‌ముదిరాజ్ జీవన్‌రెడ్డి, అదిత్యారెడ్డి, సీతాదయాకర్‌రెడ్డి ఉన్నారు. ఇందులో ప్రధానంగా వంశీచంద్‌రెడ్డికే అవకాశాలు ఉంటాయని తెలిసిందే. ముఖ్యంగా కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందనుకున్న సమయంలో కొత్తగా పార్టీలో చేరిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్ వచ్చింది.కాంగ్రెస్ అధిష్టానం అడిగిన వెంటనే తన సీటును త్యాగం చేశారనే చర్చ ఉంది.వంశీచంద్‌రెడ్డి సహకారంతోనే కల్వకుర్తిలో కాంగ్రెస్ గెలిచిందనే అభిప్రాయం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉంది. మహ బూబ్‌నగర్ పార్లమెంటు స్థానం ఆశించిన వంశీచంద్‌రెడ్డికి ఊహించని షాక్ తగిలినట్లు అయ్యింది. ముఖ్య మంత్రి తమ్ముడు రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలు నియోజకవర్గ పరిధిలో వెలిశాయి. మూడు రోజుల క్రితం ప్రెస్‌మీట్‌లో సైతం వంశీ చంద్‌రెడ్డి ప్రస్తావిస్తూ... టికెట్ ఎవరికి వచ్చినా.. గెలిపించడానికి సిద్ధంగా ఉండాలని పిలుపు నివ్వడం గమనర్హం. అప్పుడు కల్వకుర్తి, ఇప్పుడు మహబూ బ్‌నగర్ స్థానాన్ని త్యాగం చేసేలా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూల్ విషయం లోనూ...అదే జరుగుతోంది. ముఖ్యంగా మల్లు రవి జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయకుండా అనిరుద్‌రెడ్డికి అవకాశ మిచ్చారు. ఎన్నికల తర్వాత ఆయ నకు ఢీల్లీలో అధికార ప్రతి నిధిగా అవకాశ మిచ్చారు. అయినా.. నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేస్తానని బాహటంగానే ప్రకటించారు.ఇక్కడి నుంచి మరో ఇద్దరు సంపత్ కుమార్, చారకొండ వెంకటేష్‌లు సైతం పోటీ పడుతున్నారు. అను కోకుండా సంపత్‌కుమార్ ఫ్లెక్సీలు నాగర్ కర్నూల్‌లో వేయడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీ యాంశం అయ్యింది. సంపత్‌కుమార్ ఆలం పూర్‌లో ఓడిపోవడం వల్ల పార్లమెంటు బరీలో నిలవడానకి ఉత్సాహం చూపు తున్నారు. అయితే సంపత్‌కుమార్ ఫ్లెక్సీల వెనక ఓ మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందనే చర్చ సాగుతోంది. ఏది ఏమైనా ఈ బహుముఖ పోటీ ఎటువంటి ఘటలను దారి తీస్తుందోననే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రజలకు సేవ చేయాలనే పట్టుదలతో కౌన్సెల్ సభ్యులు పనిచేయాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- వ్యక్తి గత విమర్శలు ఉండవు. సిద్ధాత పరమైన విమర్శలు మాత్రమే
- గత నాలుగు సంవత్సరాల పాలన వృధా



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కౌన్సిల్ సభ్యులు ప్రజా సంక్షేమమే ద్యేయంగా పనిచేయాలని, ఇక నుంచి కౌన్సెల్ సభ్యులు ప్రజా సంక్షేమం కోరి పనిచేస్తారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్త మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ధన కలెక్టర్ పరిశీలనలో ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లో అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు.ప్రజా సంక్షేమం కోసం ఏనాడూ సమగ్రమైన చర్చ జరగ లేదన్నారు. ప్రజల అవసరాలు తీర్చే ప్రయత్నం మున్సిపాలిటి కౌన్సిల్ పరి గణనలోకి తీసుకోలేదన్నారు.నామమాత్రంగా నడిచిందని, ప్రజల సమస్యల్ని గాలికి వదిలేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంచి అహ్లాదకరమైన వాతావరణం లో చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రోజు జరిగిన మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక లో బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు తో సహా వివిధ పార్టీల కౌన్సిలర్లు సహకరించారన్నారు. అందుకు సహకరించిన అన్ని పార్టీల కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఆనంద్ గౌడ్ గారికి అనుభవం, పట్టణ సమస్యల పై అవగాహన కలిగి ఉన్నారని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే చిత్తశుద్ధి పట్టుదల కలిగిన వ్యక్తి అని, కాంగ్రెస్ పార్టీ తరుపున ఈ రోజు ఏకగ్రీవంగా మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైనారని, అలాగే గత మూడు పర్యాయాలు మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లో కౌన్సిలర్ గా ఎన్నికై ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి షబ్బీర్ అలీ , వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ప్రజలకు జవాబుదారీ గా ఉండాల్సిన కౌన్సిలర్లు ఇన్నాళ్లు ప్రజలకు ఏవిధమైన సేవ చేయలేకపోయారని తెలిపారు. ఇక నుంచి అలాంటి పరిస్థితులు లేకుండా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ కౌన్సిల్ లో ప్రజల సమస్యలను కూలంకుషంగా చర్చించి, ప్రతి వార్డు లో పర్యటించి రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ మంచినీరు, వీధి దీపాలు ఏర్పాటు ఇంకా ప్రజలకు కావాల్సిన అనేక అవసరాలను ఎప్పటికప్పుడు తీర్చేందుకు ప్రతి కౌన్సిల్ సభ్యుడు పని చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు మార్పు కావాలని కోరుకున్నారని తెలిపారు. వారి అధిష్టానం మేరకు ఆ మార్పు కోసం మహబూబ్ నగర్ ప్రజల కోసం మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం వివిధ పార్టీలలో ఉన్న వారు అందరూ కాంగ్రెస్ పార్టీ జెండా క్రిందకు ఈరోజు రావడం చాలా సంతోష దాయక మన్నారు. ఇప్పుడు ఉన్న కౌన్సిల్ ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజా సమస్యలపైన మాత్రమే మా సభ్యుల దృష్టి ఉంటుందన్నారు.సిద్ధాంత పరమైన విమర్శలు మాత్రమే ఉంటాయన్నారు. వ్యక్తిగత విమర్శలకు తావు ఉండదు అని ఆయన స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రతి మున్సిపల్ వార్డు అభివృద్ధి కి కృషి చేస్తామని ఆయన హమినిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మన మహబూబ్ నగర్ జిల్లా బిడ్డ కాబట్టి అధిక నిధులు మంజూరు చేయించి, మహబూబ్ నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, హర్షవర్ధన్ రెడ్డి, ఎన్‌పి వెంకటేష్ ,చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్ కౌన్సిలర్లు , నాయకులు, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



16న దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయండి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య



నవతెలంగాణ-హన్వాడ

దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని రైతు సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్‌ను పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్దేదింపాలని కొరారు.బీజేపీ 10 సంవత్సరాల కాలంలో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా రైతు వ్యతిరేక విధానాలు ఆలంపిస్తుందన్నారు.100 రోజుల్లో ధరలు తగ్గిస్తామని చెప్పి పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచాలన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలు తీసేసారని వారు ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేశాడన్నారు. అవినీతిని పెంచి పోషిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దించాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మనపురం రాములు, రవిశంకర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

- విజేతలకు బహుమతులందజేత



నవతెలంగాణ- బాలానగర్

బాలనగర్ మండల మండలంలో యంగ్ స్టార్ యూత్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం రాత్రి వరకు కొనసాగిన టోర్నమెంట్లో గర్ల్స్ విభాగంలో మొదటి స్థానం హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ విజేతగా నిలిచిందన్నారు. రెండవ స్థానం హైదరాబాద్ షాట్స్ అకాడమీ, మూడవ స్థానం నల్గొండ గెలుపొందారు. పురుషుల విభాగంలో మొదటి స్థానం మద్దూర్, రెండవ స్థానం చిన్న రేవల్లి, మూడో స్థానం దేవుని పడకల్ గెలుపొందారు. మొదటి బహుమతి కె ఎస్ ఆర్ వెంకట్ రెడ్డి. 30 వేల రూపాయలు మరి రెండో స్థానం 20,000 మూడో స్థానం 10 వేల కేసీఆర్ వెంకట్ రెడ్డి బహుమతి ప్రధానం చేశారు. గర్ల్స్ విభాగంలో శ్రీధర్ గౌడ్ ఉడిత్యాలు, రెండవ స్థానం మహబూబ్‌నగర్ వాలీబాల్ అసోసియేషన్ 15000 రూపాయలు, మూడో స్థానం వెంకటాచారి వైస్ ఎంపీపీ 10 వేల స్పాన్సర్ చేశారు. రెండు రోజులు అన్నదానం కార్యక్రమం దత్తాత్రేయ, గణేష్ గౌడ్ లు చేపట్టారు. ఈ కార్యక్రమం చివరి రోజు వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజ్ సెక్రెటరీ చిన్న వీరయ్య, గుడిసెల యాదయ్య, గణేష్ గౌడ్, మంగ నాయక్, శ్రీకాంత్, మక్బూల్ నరేష్, శ్రీకాంత్ తదితరి నాయకులు, పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ ఏం శ్రీశైలం యాదవ్, అశోక్, రఘు, జుబేర్, పీటర్, షీల్డ్ దాతలుగా గుడిసెల యాదయ్యలు వ్యవహరించారు. అలాగే గుండేడ్ చెన్నారెడ్డి 44 మంది క్రీడాకారులకు డ్రెస్సెస్ స్పాన్సర్ చేశారు.

అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలు ప్రారంభం



పెబ్బేరు : పెబ్బేరు పట్టణ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలను మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ ప్రారంభించారు. రై తుల విజ్ఞప్తి మేరకు నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. దాతల సహ కారంతో పోటీలను వైభవంగా నిర్వహి ంచారు. రెండో రోజు మంగళవారం జరిగే పోటీలలో విజేతలకు కీర్తిశేషులు గౌని మాధవరెడ్డి జ్ఞాపకార్థం సోదరుడు మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి రెండు లక్షల పదివేలు నిర్వాహ కులకు అందించినట్లు తెలిపారు. ఇ కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు మండల సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు తదితరులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

మూడు నెలలుగా వేతనాలందక ఇబ్బందులు



వీపనగండ్ల : మండల కేంద్రంలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్లకు మూడు నెలలు దాటిన వేతనాలు రావడం లేదని గ్రామపంచాయతీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం నవం బర్, అక్టోబర్, ఈ సంవత్సరం జన వరి నెలతో కలిపి మూడు నెలల వేతనాలు రాలేదని గ్రామపంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని గ్రామాలలో వేతనాలు సరిగా వస్తుంటే తమ గ్రామంలో మాత్రం పెండింగ్లో ఉండడం జరిగిందని, దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. అసలే చాలీచాలని వేతనాలతో కుటుంబం గడపడం కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపరిస్తుం దని పేర్కొన్నారు.అధికారులకు సమస్య విన్నవించిన పట్టించుకోవడంలేదని ఇప్ప టికైనా జిల్లా అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

వనపర్తి : వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంధు జయప్రదం చేయాలని పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మె జరుగుతున్నదని, 99 కార్మిక సంఘాలు కాంగ్రెస్ అనుబంధ సంఘము ఐ . ఎన్‌టీ.యూ.సీ-, బీ.అర్.ఎస్ కార్మిక విభాగం బీఅర్. టీయూ , తెలుగు దేశం అనుబంధ సంఘం , టీఎన్ టీయూసీ , వామపక్ష సంఘాలు సీఐటీయూ - ఐఎఫ్‌టీయూ, ఏ . ఐ.టీయూసీ తదితర కార్మిక సంఘాలు జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు 550 సంఘాల ఆధ్వర్యంలోన కార్మికుల సమ్మె - రైతు కూలీల గ్రామీణ భారత్ బంధు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నరేంద్ర మోడీ స్వయంగా చెప్పారు.20 కోట్లు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా ,కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, నేడు 12 కోట్ల మంది చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారని, ధరలు 100 రోజుల్లో తగ్గిస్తానన్న మోడీ పెట్రోల్, డీజిల్, వంటగ్యాసు అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెంచారని, సామాన్యుల పైన పరోక్ష పనులు పెంచి కార్పొరేట్లకు దేశం సంపదలు దోచిపెడుతున్నారని, 2023లో 243 వేల కోట్ల రూపాయలు 160 కార్పొరేట్ కంపెనీలకు కార్పొరేట్ పన్ను మాఫీ చేశారని ,15 లక్షల కోట్ల రూపాయలు ఈ 10 సంవత్సరాల కాలంలోనే బ్యాంకులకు మాఫీ చేశారని విమర్శించారు. 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతులు పండించిన పంటకు మినిమం సపోర్ట్ ప్రైస్ చెల్లిస్తామన్న హామీ బీజేపీ నిలబెట్టుకోలేదన్నారు. వ్యవ సాయ కూలీలకు ఉపాధి హామీ పనికి రోజు కూలి రూ 100 /- మాత్రమే కూలి ఇస్తున్నారని, రూ 600లు కూలి చెల్లించాలని రెండు వందల రోజులు పని కల్పిం చాలని, మున్సిపల్ పట్టణాలకు ఉపాధి హామీని విస్తరిం చాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీసులు ఎంఈఓ ఆఫీసులో తిరు పతయ్య, పవన్ కు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మద్ది లేటి, గ్రామ పంచాయతీ కారో బార్ లక్ష్మీనారాయణ, ఆటో కార్మికులు, హమాలీలు, కూలీలు, రైతులు పాల్గొన్నారు.

పెద్దమందడి : కేంద్రంలోని బీజేపీ కార్పొరేటు- మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని ,మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్జి సీటు ప్రకటించాలని ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త కార్మికుల సమ్మె- గ్రామీణ బందులో పాల్గొనాలని సోమవారం పెద్దమందడి మండల కేంద్రంలో







కార్మికులచే సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పోస్టర్లను విడుదల చేశారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలచే వాళ్ళ వేతనాలు తదితర విషయాలు చర్చించారు. అనంతరం ఎంఈఓ జయశంకర్ కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా పుట్టాంజనేయులు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి డైవర్ట్ చేసిన ఒక వెయ్యి కోట్లు ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా డైవర్ట్ చేసిన 450 కోట్లు, ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నుంచి తీసుకున్న 250 కోట్లు మొత్తం సంక్షేమ బోర్డులో జమ చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు లక్ష సైకిల్ మోటార్లు ఇస్తామని గత ప్రభుత్వం చెప్పిందన్నారు. సైకిల్ మోటార్లు ఇవ్వాలని, 60 ఏళ్ళు దాటిన వారందరికీ 10,000 పెన్షన్ ఇవ్వాలని, స్కీం వర్కర్లను అంగన్వాడీ ,ఆశా ,మధ్యాహ్నం భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ వీవోఏలు, కస్తూర్బా వర్కర్స్ అందరినీ కోటి మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు కేవలం 150 మాత్రమే కూలి వస్తుందని వారికి 600 రూపాయల రోజు కూలి ఇవ్వాలని, రెండు వందల రోజులు పని కల్పించాలని ,మున్సిపల్ పట్టణాలకు ఉపాధి హామీని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మద్దిలేటి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మండల కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు, రమేష్, రామకృష్ణ, గోపి ,గొడుగు నాగమ్మ ,ఎస్. భాగ్యమ్మ, వాకిటి నాగమ్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ, ఏఐఏడ బ్ల్యూయూ, ఏఐకేఎస్ అమరచింత మండలంలోని మస్తీ పూర్. సింగం పేట.గ్రామలలో లో ఫిబ్రవరి 16న కార్మిక కర్షక అసంఘటిత కార్మికుల గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని శుక్రవారం ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ఎన్ రమేష్‌లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చుటకు పునుకున్నదని , దేశవ్యాప్తంగా రైతులు ఢిల్లీ లో ఏడాది కాలంగా ఆందోళన లు చేస్తే. దిగి వచ్చిన కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు అమలు చేయడం లేదని, మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 750 మంది రైతులు చనిపోవడం జరిగిందన్నారు. ఆయా కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్నటువంటి గ్రామీణ కూలీలకు రోజుకు 600 /- కూలి చెల్లించాలని, కొలతల పద్ధతిని రద్దు చేయాలని పనిచేసిన కార్మికులకు రెగ్యులర్‌గా కూలి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి : ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డీ ఓసీ ప్రజావాణి హాల్లో ఆర్డీవో పద్మావతి, జెడ్పీసీఈఓ రామ మహేశ్వర రెడ్డి తో కలిసి ఆయన ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 60 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఖాజా ఖుతుబుద్దీన్ చేసిన సేవలు చిరస్మరణీయమనీ అదనపు కలెక్టర్ కొనియాడారు. ఫిబ్రవరి 6 న మరణించిన ఖుతుబుద్దీన్ 2002 లో తహసీల్దార్‌గా ఉద్యోగ విరమణ చేసి అప్పటి నుంచి ఉమ్మడి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తన సేవలు కొనసాగించారన్నారు. వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శిగా తన సేవలు సుదీర్ఘ కాలం అందించారు. సోమవారం ప్రజావాణి ప్రారంభం కాకముందు ఉద్యోగులు అందరూ కుతుబుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రజావాణి అనంతరం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికా రులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఉన్నారు.

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్‌కు లోబడి ఉండాలి..

ప్రైవేట్ ఆసుపత్రులు, పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 కు లోబడి ఉండాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ఐ.డీ ఓసీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రైవేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేశారు. ఆరు ఆసు పత్రులు ఒక పరీక్ష కేంద్రం డయాగ్నొస్టిక్ సెంటర్ కు దరఖాస్తు చేసుకోగా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ పరిశీలన చేశారు. అమ్మ హాస్పిటల్ వనపర్తి, (రెన్యువల్), లక్ష్మి మహాదేవ హాస్పిటల్ పెబ్బేర్, లక్ష్మి నరసింహ క్లినిక్ అండ్ డయాగ్నొస్టిక్ ఘనపూర్, ప్రసన్న పాలిక్లినిక్ వనపర్తి, మైక్రో ల్యాబ్ డయాగ్నొస్టిక్ సెంటర్ వనపర్తి, అయార పాలి క్లినిక్ వనపర్తి, ఆదిత్య చిన్నపిల్లల ఆసుపత్రి ఆత్మకూరు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో అమ్మ హాస్పిటల్ గడువు తీరిన బయో మెడికల్ వేస్టేజ్ ధృవీకరణ పత్రం సమర్పించటం తో కమిటీ పెండింగ్ లో పెట్టినది. ప్రసన్న పాలి క్లినిక్ వనపర్తి సైతం సరైన డాక్టర్, సిబ్బంది లేరని పెండింగ్ లో పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు నిబంధనలు తుచ తప్పకుండ పాటించాలని, సకాలంలో రెన్యూవల్‌కు దర ఖాస్తులు చేసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్,పట్టణ సీఐ నాగభూషణ రావు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటల పరిశీలన



వీపనగండ్ల : మండలంలోని గోవర్ధనగిరిలో యాసంగీలో సాగు చేసిన వరి పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారి డా కేశ్వర్‌గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నాటు వేసిన తర్వాత చౌడు సమస్య , సల్ఫైడ్ దుష్ప్రభావం వలన వరి పొలంలో మొక్కలు పెరుగుదల తగ్గడం, ఎండిపోవడం, పిలకలు సరిగా ఏర్పడక పోవడం వంటి సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. చౌడు నివారణకు పొలంలో నీటిని ఎప్పటికప్పుడు తీసివేస్తూ కొత్తనీరు పెట్టాలన్నారు. మనుషులతో కలుపు తీయడం వలన చౌడు సమస్య కొంత మేరకు నివారించవచ్చన్నారు. సల్ఫేడ్ దుష్ప్రభావం తగ్గించడానికి పొలం సన్నగా పగుళ్ళు వచ్చే వరకు ఆరబెట్టి మళ్లీ నీరు పెట్టాలన్నారు అమ్మోనియం సల్ఫేట్ వంటి ఎరువులను పొలంలో వాడకూడదన్నారు. దీని నివారణకు 13 .0 .45 ,3 గ్రాములు జింకు ఇ డి టి ఏ 12 శాతం పొలం ఆరపెట్టి పిచికారి చేయాలన్నారు. ఆ తర్వాత 20 కేజీలు, స ఫ్ 250 గ్రాములు కలిపి ఒక ఎకరాకు చల్లుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివ, రైతులు చింతలయ్య ,రమేష్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు లేక వలసవెళ్తున్న కూలీలు



వీపనగండ్ల : మండలంలోని రంగవరం గ్రామంలో ఉపాధి పనులు లేక కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయసుధ అన్నారు. గ్రామం నుంచి ఆటోలలో పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయ పనులకు కూలీలు వలస వెళ్లడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటలకు ఆటోలో బయలుదేరి వ్యవసాయ రైతు పనులు చేసి తిరిగి ఏడు గంటలకు ఇంటికి రావడం జరుగుతుందని, ఆటోలలో ప్రయాణించడంతో ఏ ప్రమాదం పొంచి ఉంటుందోనని భయాందోళనతో పొట్టకూటి కోసం వలస వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలో వ్యవసాయ పనులు లేక, ఉపాధి పనులు ప్రారంభించక పోవడంతో కూలీలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి గ్రామంలో కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద తక్షణమే పనులు ప్రారంభించి కూలీలు వలస వెళ్లకుండా గ్రామంలో పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సబ్సిడీకి వివరాల సేకరణ

- ఎలక్ట్రికల్ ఏఈ నరసింహ



ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో పట్టణంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 200 యూనిట్ల సబ్సిడీ నిమిత్తం విద్యుత్ సిబ్బంది వివరాలు సేకరిస్తున్నట్లు ఆత్మకూరు ఎలక్ట్రికల్ ఏఈ నరసింహ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మండలంలోని మొత్తం సబ్సిడీకి అర్హత గల మీటర్లు 7,634 ఉండగా, ఆత్మకూరు పట్టణంలో 4,324 మీటర్లు అర్హత ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా విద్యుత్ వినియోగదారులు సబ్సిడీ పొందుట నిమిత్తం తమ ఇంటి దగ్గర విద్యుత్ సిబ్బంది వచ్చినప్పుడు విద్యుత్ మీటర్ సర్వీస్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు నెంబర్ తెలియ జేయాలని పేర్కొన్నారు .ఒకవేళ ఇంటి దగ్గర లేని వారు మీటర్ దగ్గర ఒక తెల్ల పేపర్‌పై వివరాలు రాసి ఉంచాలని , విద్యుత్ సిబ్బంది వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని, విద్యుత్ వినియోదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఆత్మకూరు ఎంపీడీఓ బదిలీ

ఆత్మకూరు : ఆత్మకూరు మండలం అభివృద్ధి అధికారి ఆర్ వెంకటేశ్వర్లు బదిలీ అయ్యారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను సిద్దిపేట జిల్లాకు బదిలీ చేసినట్లు పేర్కొన్నారు. దాదాపు మూడు సంవత్సరాల పైగా విధులు నిర్వహించినందుకు ఇక్కడ సహకరించిన ప్రజాప్రతినిధులకు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, నాయకులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



ఆత్మకూర్ : అమరచింత మండలంలోని జూరాల ప్రాజెక్టు నందు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా టీ పీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ 10 సంవత్సరాలు క్రిష్ణ ,గోదావరి రెండు నదుల తెలంగాణ ప్రాంతాలలో ఆంధ్ర పాలకులు అన్యాయం చేసినారని ,నీళ్లు, నిధులు నియామకాలు అనే నినాదంతో ఉద్యమం చేసి 1200 మంది విద్యార్థుల త్యాగాల ఫలితంగా వచ్చింది తెలంగాణ అని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆనాడు చంద్రబాబు నాయకుడితో కృష్ణానది తీసుకుపోతున్న అడిగిన పాపాన పోలేదని , జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా జగన్ తన ఇంటికి ఆహ్వానించి చేసి కృష్ణాజిల్లాలపై రహస్య మంతనాలు జరిపారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ,కేసీఆర్ కుమ్మక్కై కృష్ణ జిల్లాలు దోపిడీ జరుగుతుందని తెలిసిన ఏమి చేయలేదని విమర్శించారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కిసాన్ సెల్ సూచన మేరకు.. సోమవారం జూరాల ప్రాజెక్టు దగ్గర కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టులకు ఇస్తున్న నిధులకు ఓర్చుకోలేక ఆ రోజు 2015 జూన్ 19 న తీసుకున్న ఒప్పందంలో రాసుకున్న వాటిపై కేసీఆర్ సంతకం చేసాడని ,కానీ ప్రస్తుతం ఈనెల 13 అనగా నేడు జలాలపై నిరసన వ్యక్తం చేస్తున్నట్లు అంటున్నారని అన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్వహించిన జలయజ్ఞం ద్వారానే కోయిల సాగర్ ,నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి ,దిండి, పలు పాలమూరు ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పునాది వేసి 90 శాతం పూర్తి అయిన పది శాతం పూర్తి చేయడానికి కనీసం 10 సంవత్సరాలలో కూడా పూర్తి చేయలేదని, నిధులు మంజూరు చేయాలేదని, ఈరోజు నిరసన వ్యక్తం చేస్తామంటే తగదని అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీల నాయకులు గ్రామాలలో తిరుగబడే రోజులు వస్తాయని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు ప్రాజెక్టులకు రూ.2460 కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. అమరచింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు ఆరుణ్ కుమార్ , వినయ్ కుమార్ రెడ్డి, టాకిఆంజనేయులు,వివిధ గ్రామాల ఎంపిటిసిలు,వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ సబ్ జూనియర్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



పెబ్బేరు : ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో జరిగిన సబ్ జూనియర్ బాలికల, సీనియర్ పురుషుల కబడ్డీ జట్లను ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికలో పెబ్బేరు మండలం మాంటిసోరి ప్లేవే పాఠశాల విద్యార్థిని డీ.రిషిక 8వతరగతి ఎంపికైంది. ఎంపికైన సబ్ జూనియర్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ఈ నెల 16 నుంచి 19వరకు సూర్యపేట జిల్లా మల్లారెడ్డి గూడెం మండలం చింతల పాలెం గ్రామం లో జరుగుతాయని, ఎంపికైన విద్యార్థిని రిషికను సోమవారం పాఠశాలలో సన్మానించారు. కార్యక్రమంలో మున్సి పాల్ చైర్మన్ ఎద్దల కరుణ శ్రీ సాయి నాథ్ మున్సిపాల్ వైస్ చైర్మన్ కర్రేస్వామి తెరాస మండల అధ్యక్షుడు రాములు యాదవ్ చెలిమిల మాజీ సర్పంచ్ రామన్ గౌడ్ పెబ్బేరు మున్సిపాల్ కౌన్సిలర్ మేకల ఎల్లయ, పాఠశాల డైరెక్టర్ రాజేందర్ గౌడ్‌సార్, హెచ్ఎం ఉన్నికృష్ణన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని మూలమల గ్రామంలో ఆదివారం వనపర్తి జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల సీనియర్ కబడ్డీ క్రీడాకారుల ఎంపిక కొనసాగింది. ఈ ఎంపికైనవారు రాష్ట్రస్థాయిలో ఈనెల 16 నుంచి 19 వరకు సూర్యాపేట జిల్లా ,మల్లారెడ్డి గూడెం మండలం, చింతలపాలెం గ్రామంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నారు . గ్రామంలోని దేశాయి సరళ దేవి లక్ష్మారెడ్డి క్రీడా ప్రాంగణంలో ఇట్టి ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పద్మజ వెంకట్ రెడ్డి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగాయి. టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ పాల్గొని క్రీడాకారులకు ఆటలో మంచి ప్రతిభ కనపర చాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కబడ్డీ జిల్లా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాము , కిషన్ సెల్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి లక్ష్మన్న ,సహదేవుడు ఆత్మకూరు మైనార్టీ నాయకులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కబడి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిలో అధికారుల పాత్ర మరువలేనిది : జెడ్పీటీసీ



మదనాపురం : అధికారులకు బదిలీలు అనేవి సహజం అని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. మదనాపురం మండల ఎంపీడీఓ నాగేందర్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఉత్తమ పురస్కారం అందుకున్న జూనియర్ అసిస్టెంట్ శాంతమ్మకు సోమవారం పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. నాలుగున్నర సంవత్సరాల నుంచి మండల అభివృద్ధికి కృషి చేసిన ఎంపీడీఓ అన్ని గ్రామాల అధికారులు, ప్రజాప్రతినిధుల అభిమానాన్ని పొందారన్నారు. ప్రభుత్వం చేపట్టే పథకాలను ఉన్నత అధికారుల సూచన మేరకు తూచా తప్పకుండా పాటించారని కొనియాడారు. ఎక్కడ పని చేసినా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న శాంతమ్మ ఇంకా మరెన్నో ఉత్తమ పురస్కారాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, తహసీల్దార్ అబ్రహాం లింకన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షులు కురుమన్న,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవిని దర్శించుకున్న.. ఏఐసీసీ సెక్రెటరీ, సంపత్ కుమార్

పెబ్బేరు : పెబ్బేరు పట్టణ కేంద్రంలోని గ్రామదేవతగా పేరు పొంది, భక్తులకు ఎల్లప్పుడూ కష్టసుఖాలలో తోడుగా ఉండే అమ్మగా పేరు గాంచిన చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ అమ్మవారిని దర్శించుకొని ప్రజలందరూ బాగుండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, నాయకులు రంజిత్ కుమార్ , దయాకర్ రెడ్డి , వెంకట్ రాములు, రాములు యాదవ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయాలని మంత్రి జూపల్లి కి వినతి

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని యన్మన్ బెట్ల' గ్రామానికి చెందిన ఉప్పర పోతులపల్లి వెంకటస్వామి కోడేరు ప్రభుత్వ పశువైద్యశాల లో కాంట్రాక్టు ప్రాతిపదికన అటెండర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. గత 32 ఏళ్లుగా పశు సంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్న తనను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కి వినతి పత్రం అందజేశారు.

జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ను కలిసిన మండల నాయకులు..

నవ తెలంగాణ -వెల్దండ

నగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ జన్మదిన పురస్కరించుకొని మండల నాయకులు మోతిలాల్ నాయక్, యెన్నం భూపతి రెడ్డి , సంజీవ్ యాదవ్,జంగయ్య యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్, రషీద్, రవిదర్ రావు ,ఎర్ర శ్రీను , శేఖర్ , రమేష్ , రామస్వామి ,శంకర్ నాయక్, రాజు,తదితర మండల నాయకులు హైదరాబాద్ లో నీ ఆయన ఇంట్లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలలో ఉన్నత పదవులు సాధించాలని వారు ఈ సందర్భం గా ఆకాంక్షించారు.

ఉమ్రాయాత్రికులకు ఘన సన్మానం

నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ఉమ్రాయాత్రకు వెళ్తున్న సందర్భంగా ముస్లిం మైనారిటీ ల ఆధ్వర్యంలో ఘన సన్మానం ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం స్థానిక జామా మజీద్ లో ఉమ్రా యాత్రకు వెళు తున్న హజరత్ మౌలానా షా సాహెబ్ దర్గా ముతవల్లి అలహాజ్ సాదిక్ పాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు హబీబ్ తండ్రి గారు జనాబ్ మన్నాన్ సాహెబ్ లను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ పెద్దలు హబీబ్ ఖాన్, జామా మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హాక్,మహమ్మద్ ఇబ్రహీం, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్, గౌస్,హఫీజ్ షాకిర్ సిద్ధికి,నజీర్,జిలానీ,సయీద్, ఫతెహ్, ముసావిరత్ కమిటీ బాధ్యులు తదితరులు ఉన్నారు.

పుట్టినరోజు వేడుకలో ఎంపీపీ హాజరు

నవ తెలంగాణ పెద్ద కొత్తపల్లి

మండలం పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన చిత్రనాద్ (రాకేష్) కుమార్తె తన్మైశ్రీ మొదటి పుట్టిన రోజు సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు సోమవారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై చిన్నారిని తన్మ శ్రీని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆయన తోపాటు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువకులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచులకు అండగా నిలబడతా..

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న ఆడపడుచులకు పెద్దన్నగా తన వంతు సహాయ సహకారాలు అందించి అండగా నిలబడతానని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. ఊరుకొండ మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన నూతనకంటి చెన్నమ్మరాములు దంపతుల కూతురు అంజలి వివాహానికి 15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జకినాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎంతోమంది ఆడపడుచుల పెళ్లిళ్లకు 15 వేల రూపాయల చొప్పున అందజేసినట్లు తెలిపారు. అనిల్ రెడ్డి సర్పంచ్ గా గెలిచినప్పటి నుండి ఎందరో ఆడపడుచులకు 15 వేల చొప్పున ఆర్థిక సాయం అందుకున్న లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్ కుమార్ గౌడ్ కలసిన ఎంపీపీ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి గారి నాయకత్వంలో మున్సిపల్లో అవిశ్వాస తీర్మానంలో నెగ్గి మహ బూబ్ నగర్ నూతన మున్సిపల్ చైర్మన్ ఎన్నికైన ఆనంద్ కుమార్ గౌడ్ పెద్దకొత్తపల్లి మండలం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇస్తూ ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, కోడేరు మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం సభ్యత్వ నమోదు

నవతెలంగాణ- కందనూలు

2024 సంవత్సరానికి సంబంధించి తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో)నాగర్ కర్నూల్ జిల్లా విభాగం ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి. చంద్రశేఖర్‌తో ప్రారంభించామని టిజీఓ సంఘం నాయకులు తెలిపారు. టీజీవో రాష్ట్ర ఫౌండర్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాసరావు పిలుపుమేరకు జిల్లాలోని ప్రతి డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న గెజిటెడ్ అధికారులు తమ హక్కుల సాధనకై, రాబోయే కాలంలో సాధించవలసిన న్యాయపరమైన డిమాండ్ల కొరకు టిజీఓ సంఘాన్ని బలోపేతం చేస్తున్నామని ప్రస్తుత జిల్లా అధ్యక్షులు పి. రాజశేఖర్ రావు , ప్రధాన కార్యదర్శి బగవేణి నరసింహులు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా బాధ్యులు ఎం. మధుసూదన్ రెడ్డి, ఎస్.టి.ఓ రాజు గౌడ్, డిప్యూటీ ఎమ్మార్వోలు ఎండి ఖజా, రామ్మోహన్ , సంజీవ, కే .రవీందర్ రెడ్డి, మహమ్మద్ యూనిస్, పాల్గొన్నారు.

శ్రీనివాస పద్మావతి కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీనివాస పద్మావతి యజమానిపై చర్యలు తీసుకోవాలని అదే విధంగా కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి యం. తారా సింగ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీనివాస పద్మావతి ప్రైవేట్ కళాశా లలో పర్యావరణం పరీక్ష పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర వేయి రూపాయలు వసూలు చేసుకుని లక్షల రూపాయల దోపిడీకి పాల్పడిన యజమాన్యం పైన కేసులు పెట్టి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు స్కాలర్షిప్ పేరుతో కాలేజీలో అడ్మిషన్ చేసుకొని అడ్మిషన్ అయిన తర్వాత విద్యార్థులకు భయభ్రాంతులకు గురిచేసి మీరు డబ్బులు ఇవ్వకుంటే మీకు పర్యావరణ పరీక్షలో ఫెయిల్ చేస్తా మీ జీవితం నాశనం అయితది అని భయభ్రాంతులకు గురిచేసి 1000 రూపాయలు వసూలు చేసుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా ఇలాగే డబ్బులు వసూలు చేస్తున్నారు కాలేజీ అడ్మిషన్ ఫీజు పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర రెండు వేల రూపాయలు వసూలు చేశారు కావున తక్షణమే జిల్లా అధికారులు కాలేజీ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వాళ్ళ డబ్బులు వాళ్ళకు అప్పజెప్పించి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్తీక్ రాజేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి అండగా ద్యాప నిఖిల్ రెడ్డి..



ఊరుకొండ : ఊరుకొండ మండలంలో ఎవరు చనిపోయిన తన వంతు ఆర్థిక సాయం అందజేస్తూ మృతుల కుటుంబాలకు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి అండగా నిలబడుతున్నారని కాంగ్రెస్ మండల నాయకులు, డిఎస్ఆర్ యువసేన సభ్యులు అన్నారు. సోమవారం ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన గడ్డం కృష్ణయ్య(66) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ తక్షణ సహాయంకింద డీఎస్ఆర్ యువసేన పేరిట 5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు కొమ్మగోని సంగప్ప గౌడ్ 500/-, కంటం శ్రీశైలం 500/- మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ నగదును గ్రామ కాంగ్రెస్ నాయకులు, డీఎస్ఆర్ యువసేన సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయ రవి, శ్రీను, రాజు, సురేష్, వెంకటయ్య, ఆది నారాయణ, వెంకటేష్, బంగారు, పరుశరాములు, ప్రసన్న కుమార్, నరేష్, చిరు, సురేందర్, రాజు, దార జంగయ్య, డీఎస్ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మరుగున పడిన బస్టాండ్

నవతెలంగాణ -పెంట్లవెల్లి



మండల కేంద్రంలో ఉన్నటువంటి బస్టాండ్ ఇప్పుడు మరుగున పడింది. గత 26 సంవత్సరాల పూర్వం అంగరంగ వైభవంగా ఉన్నటువంటి పెంట్లవెల్లి బస్టాండ్ ఇప్పుడు నిరుపయోగంగా మారింది. పూర్వం ఇక్కడి నుండి వనపర్తి ,కర్నూలు, గద్వాల్ ,హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు ప్రయాణ సదుపాయం ఉండేది. 1997 సంవత్సరంలో అప్పటి కొల్లాపూర్ ఎమ్మెల్యే కాటినేని మధుసూదన్ రావు గారి హయాంలో ప్రారంభించారు. ఈ బస్టాండ్ అంగరంగ వైభవంగా ఉండేది. ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో ఈ యొక్క బస్టాండుకు పూర్వ వైభవం తేవాలని పెంట్లవెల్లి ప్రాంత ప్రజలు భావిస్తున్నారు.

వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు



నవ తెలంగాణ- కందనూలు

జిల్లాలో వేరుశనగా పంటకు గిట్టుబాటు ధర లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్‌కి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరపున వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ జిల్లాలో ఏ మార్కెట్లో కూడా రైతాంగానికి గిట్టుబాటు ధర రావడంలేదని ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి రైతులకు వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ మార్కెట్లలో కమిషన్ దారులు, ట్రేడర్స్ మార్కెట్ అధికారులతో కుమ్మక్కై ధరలను నియంత్రిస్తున్నారని అందువల్లనే రైతాంగానికి గిట్టుబాటు ధర రావడంలేదని విమర్శించారు .కల్వకుర్తి మార్కెట్లో ఒక రైతు తనకు పండినటువంటి వేరుశనగ పంటను మూడు చోట్ల కుప్పలు పోయేగా వ్యాపారస్తులు ఒకే రకమైన పంటకు మూడు రేట్లు నిర్ణయించారని ఈ విధంగా చేయడం మోసం తప్ప మరొకటి కాదని అన్నారు. ఒక్క మార్కెట్లో కూడా రైతులకు అమ్మిన పంటలకు రసీదులు ఇవ్వడం లేదని దీని ద్వారా మార్కెట్లో దళారీ రాజ్యం నడుస్తుందని అన్నారు. మార్కెట్ అధికారులు దళారీ వ్యవస్థను అడ్డుకోకుండా వ్యాపారస్తులకు అనుకూలంగా ఉండటం వల్ల రైతాంగానికి ఇబ్బందులు వస్తున్నాయని అచ్చంపేట, కల్వకుర్తి మార్కెట్లలో అందువల్లే రైతాంగానికి గిట్టుబాటు ధర రాలేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారు అన్ని మార్కెట్లను సందర్శించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మార్కెట్లో ధర లేకపోతే రైతుల అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని ఇట్లాంటివి నివారించాలని జిల్లా అధికారులను కోరారు .ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ కే గీత జిల్లా నాయకులు అశోక్ పాల్గొన్నారు.

'ప్రజావాణి' ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి : కలెక్టర్

నవతెలంగాణ- కందనూలు



ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయా హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల ద్వారా 12 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యా దులను పరిశీలించి,ఆయా శాఖల అధికారులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రజలు తమ యొక్క సమస్యల పరిష్కారానికి మనపై నమ్మకంతో ఎంతో దూరం నుంచి వచ్చి ఫిర్యాదులు చేస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. నేడు వచ్చిన 12 ఫిర్యాదుల్లో 9 ఫిర్యాదులు భూ సమస్యలపై వచ్చినవే కాగా ఒకటి నీటిపారుదల శాఖకు,ఒకటి వ్యవసాయ శాఖకు, మరొకటి డి ఆర్ డి ఓ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చాయనారు. అదేవిధంగా ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 09 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ దినోత్సవ సంబురాలు

నవతెలంగాణ- కందనూలు

జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాల్లో భాగంగా సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ నందు పెయింటింగ్,కవితల పోటీలు, ఉపన్యాస పోటీలు, మరియు పాటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్కు నివారించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అదే మాదిరి ఎలక్ట్రానిక్ పరికరాల వేస్టేజ్ ని కూడా నివారించాలన్నారు.జల కాలుష్యాన్ని తగ్గించి జీవరాశులను కాపాడాల్సింది మనమందరం అని చెప్పారు. ముఖ్యఅతిథిగా హాజరైన అధికారి సర్వద్దిన్ వాయు కాలుష్యాన్ని జల కాలుష్యాన్ని నిర్మూలించి ప్రతి ప్రాణి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే అన్నారు. మాట్లాడుతూ అనంతరం పోటీలలో పాల్గొన్న విజేతలను ప్రకటించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు శరవాణి ద్వారా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరెడ్డి న్యాయ నిర్ణయితలైన నిరంజన్, మురళీధర్ రావు, చాంద్ పాషా, నాగేందర్, శ్రీనివాసులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీనివాసులు

నవ తెలంగాణ- కంద నూలు

నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొత్త శ్రీనివాసులు ని ఎన్నుకోవడం జరిగింది, మరియు గౌరవ అధ్యక్షులుగా హబీబ్, ఉపాధ్యక్షులుగా బాల గౌడ్ మరియు గౌస్, సెక్రటరీ గా ఫహీం, కోశాధికారిగా రవి ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు కొత్త శ్రీనివాసులు మాట్లాడుతూఈ ఎన్నికకు సహకరించినటువంటి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి కి,ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు. మరియు లారీ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు. భవిష్యత్తులో లారీ అసోసియేషన్ ఓనర్స్ కి ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని పరిష్కరించడానికి కొత్త శ్రీనివాసులు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేస్తున్నాము.అందరికీ ధన్యవాదాలు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ..

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ పట్టణ కేంద్రానికి చెందిన మావిళ్ళ సత్యమ్మ, సింగరాజు లక్ష్మమ్మ లు మృతి చెందారు. సోమవారం వెల్దండ కాంగ్రెస్ పార్టీ నాయకులు , సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు . మృతి చెందిన కుటుంబాలకు వెంకటయ్య గౌడ్ రూ. 5 వేల చొప్పున మొత్తం రూ. 10 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యల పుల్లయ్య, గుద్దటి కిష్టాలు, కొండిగాడి శ్రీనివాసులు, తుంగ శీను , శ్రీను, రేవెల్లి రాజు, రామకృష్ణ,పుట్ట శివ, గుద్దటి అశోక్, ఆనంద్, రాజేష్, పాల్గొన్నారు.

టీడీపీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధిగా రమేష్ కొప్పుల

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి కొప్పుల రమేష్ మాట్లాడుతూ..సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని చాటి చెప్పిన మాజీ సీఎం సినీ నటుడు శ్రీ నందమూరి తారక రామా రావు కి భారతరత్న అవార్డు కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. అన్నారు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి పాలనలో నూతన వరవడిని సృష్టించిన వ్యక్తి నందమూరి తారక రామారావుకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎందరో మహానుభావులకు భారతరత్న అవార్డును ఇస్తున్న వేళ ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలకు రాజ్యాధికారాన్ని పంచి దేశంలో మొదటిసారి మహిళలకు ఆస్తిలో సమానత్వం కల్పించి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావులని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీరామ్, మండల అధ్యక్షులు రాము, శివకుమార్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చలో నల్లగొండ సభ ను విజయవంతం చేయాలి



తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట : చలో నల్లగొండ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుమ్మకొండ గ్రామంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మర్రి మాట్లాడుతూ నాడు రాష్ట్ర సాధన కోసం నేడు రాష్ట్ర హక్కుల కోసం కృష్ణా జలాలు, కేఆర్ఎంబీకి అప్పగించడంపై వాస్తవాలను రాష్ట్ర, ఆయకట్టు ప్రాంత ప్రజలకు వివరించడమే లక్ష్యంగా పనిచేయలన్నారు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు నందు నిర్వహించు భారీబహిరంగ సభకు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ యువకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ నాయకులు గొర్ల వెంకటస్వామి వేణుగోపాల్ గౌడ్ స్వామి జైపాల్ రెడ్డి అయూబ్ ఖాన్ కొత్త వెంకటేష్ కాళ్ళ రాజు మోహనచారి సత్యం నాగరాజు గౌడ్ కిల్లే మల్లయ్య తదితరులు వున్నారు.

వెల్దండ : కృష్ణా నదీ జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం బిఆర్ఎస్ పార్టీ తల పెట్టిన చలో నల్గొండ పోస్టర్ ను సోమవారం బిఆర్ఎస్ నాయకులు వెల్దండ మండల కేంద్రంలో విడదల చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిపి పుట్ట రామ్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. చలో నల్గొండ సభకు రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యకంలో మాజీ ఎంపీటీసీ హన్మంత్ నాయక్ , మాజి ఉప సర్పంచ్ నిరంజన్ , నాయకులు ప్రభాకర్ , రవి గౌడ్ , శ్రీను ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త బంద్ ను జయప్రదం చేయండి



నవతెలంగాణ- వంగూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టిన ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బందును విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివ రాములు పిలుపునిచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు. అనంతరం సమ్మె గోడపత్రికలు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య, ఐకెపి వివో ఏల సంఘం మండల ప్రధాన కార్యదర్శి బి రామస్వామి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి శిరీష, మండల నాయకులు లక్ష్మమ్మ, వెంకటమ్మ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్ కార్మికులు బాల నారాయణ, వెంకటయ్య ,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు విష్ణు పాల్గొన్నారు



కోడేరు : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న నిర్వహించే భారత్ బందును జిల్లాలోని వ్యవసాయ కూలీలు పేద రైతులు, రెక్కల కష్టం మీద ఆధారపడే గ్రామీణ పేదలు బందులో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. నరసింహ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డి .శివయ్య, ఎం. బిచ్చన్న తదితరులున్నారు.

వంగూరు : వంగూరు మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర సోమవారం ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త బందు కార్మిక సమ్మె గోడ పత్రికలను ఎబటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ వంగూరు మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ఎబటియుసి వంగూరు గ్రామ నాయకులు గణేష్, కృష్ణయ్య, లక్ష్మయ్య, కమలాకర్, రాజయ్య అశోక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో ఆధారాలు తప్పనిసరి..

- రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ రహమాతుల్లా



నవతెలంగాణ - ఊరుకొండ

సోషల్ మీడియాలో ఆధారాలతో కూడిన సమాచారం తప్పనిసరిగా ఉండాలని.. ఏలాంటి ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో సమాచారాలు పబ్లిష్ చేయడం వల్ల అనర్ధాలు జరిగే ప్రమాదం ఉందని రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ రహమాతుల్లా అన్నారు. ఆదివారం ఊర్కొండ మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన పీసీసీ సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోషల్ మీడియాలో సమాచారాలు పబ్లిక్ చేసే విషయంలో అడ్మిన్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మరియు జడ్చర్ల ఇంచార్జ్ రుకువర్ధన్ రేడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోఆర్డినేటర్ లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలు సన్మానం..

నవతెలంగాణ- వెల్దండ



తెలంగాణ క్రీడా బంధు అవార్డు గ్రహీత జంగిలి వంశీకృష్ణకు వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి సోమవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రింగ్ ఫైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో స్కంద హిల్స్ లో ఆదివారం జరిగిన కరాటే పోటీలలో వెల్దండ పట్టణ కేందేనికి చెందిన జంగిలి వంశీకృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రం తరపున క్రీడా బంధు అవార్డును గెలుచుకున్నారు. 2023 రింగ్ ఫైట్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకాలు సాధించి , ప్రతిభ కనబరిచినందుకుగాను ఈ అవార్డు అందజేసినట్లు వంశీ కృష్ణ మాస్టర్ చందు పేర్కొన్నారు. సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి తన గృహం నందు క్రీడాకారుడు వంశీ ,మాస్టర్ చందు ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు క్యాసారపు వెంకటయ్య , వై బీ ఆర్ యువసేన కోశాధికారి దాసరి బద్రి ఉన్నారు.

వ్యవసాయ యంత్రాలపై ప్రదర్శన మేళా

నవ తెలంగాణ- బిజినేపల్లి



మండలంలో పాలెం కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో సోమవారం వ్యవ సాయ యంత్రాల విభాగంపై హైదరాబాదు సహ కారముతో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం మల్లారెడ్డి సహ పరిశోధన సంచా లకులు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం వారు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో కూలీల కొరతను అధిగమించడానికి పత్తి విత్తన దగ్గర నుండి కోసే వరకు వివిధ పంటలకు అవసరమయ్యే మధురాతన వ్యవసాయ యంత్రాలు వాటి సాంకేతిక పరిజ్ఞానంపై అందుబాటులో ఉన్న సేవలను గురించి వివరించారు. డాక్టర్ ఎం రాజయ్య ప్రధాన శాస్త్రవేత్త వ్యవసాయ యంత్రాల విభాగం మాట్లాడుతూ ప్రస్తుతం అందు బాటులోకి వచ్చిన పత్తి విత్తె యంత్రం వేరుశనగ నువ్వే యంత్రం నేరుగా విత్యే వరియంత్రం మరియు చిన్న సన్న కారు రైతులకు అందు బాటులో ఉండే విధంగా పవర్ పీడర్ టేలర్ లాంటి అంతర కృషి పరికరాలను గురించి వివరించారు. డాక్టర్ టి ప్రభాకర్ రెడ్డి,సమన్వయకర్త కెవికె పాలెం వారు పత్తి మరియు వరి పంటల కోసిన తర్వాత మిగిలిపోయిన కోయిలను మరియు కట్టెలను ముక్కలుగా చేసే నేలలో కలిసి గ్రైండర్ మరియు మల్చర్ యంత్రాల గురించి వివరించారు కార్యక్రమంలో అసోసియేట్ డీన్ పుష్పవతి శ్రవణ్ కెవికె శాస్త్రవేత్తలు పాల్గొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు డీలర్స్,వ్యవసాయ ,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

ఉపాధ్యాయుడికి జాతీయ బెస్ట్ టీచర్ అవార్డ్



క్రిష్ణా : మండలంలోని కున్సీ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యా యుడు కే. సురేందర్ జాతీయ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు- 2024 ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో ఆదివారం జరిగిన సౌత్ ఇం డియా బహుజన రైటర్స్ 7వ నేషనల్ కాన్ఫరెన్సులో ఉపాధ్యా యుడు కే సురేందర్ బహుజన సాహిత్య అకా డమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ. జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యూ. సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు- 2024ను అందుకున్నారు. ఈ అవార్డును ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముం దుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ఏటా ప్రజా ఉద్యమకారులకు, ఉపాధ్యాయులు, సంఘసేవకులు, కవులు, రచయితలు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల చాలామంది విద్యార్థులు, మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

మొక్కలను సంరక్షించాలి : ఎంపీపీ



గట్టు : మొక్కలను సంరక్షించాలని ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రాజమండ్రి నుంచి మొక్కలు తెప్పించి మొక్క లను నాటారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత మీ పైన ఉందని విద్యార్థులకు సూచించారు. మురికి నీరు చేరి గ్రౌండ్ అంతా బురద మయంగా మారింది. దీంతో గ్రౌండ్‌లో దాదాపు 70 ట్రిప్పులో మొరాన్ని వేయి ంచి శుభ్రం చేయి ంచారు. అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో ..
నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో దివ్యాంగురాలు మూగ చెవిటి అమ్మాయిపై 28 మార్చి 2018 సంవత్సరంలో అత్యాచారం చేసిన ఘటనపై బాధ్యుడైన కావలి కరుణాకర్ తండ్రి నారాయణ (32) ధన్వాడకు చెందిన వ్యక్తి పై సోమవారం నేర నిరూపణ అయినందున నారాయణపేట జిల్లా కోర్టు ప్రధాన న్యాయ మూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్తునికి యావజ్జీవ కఠిన కారాగార శిక్షతో పాటు రూ.51,500 రూ. జరిమాన విధిస్తు సోమవారం తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసుకు సంబంధించిన పూర్వపరాలు తేదీ:28.03.2018 సంవత్సరంలో ధన్వాడ మండలానికి చెందిన దివ్యాంగురాలు మూగ చెవిటి అమ్మాయికి మాయమాటలు చెప్పి అనేక పర్యాయాలు అత్యాచారం జరిపాడని, బాధితురాలు గర్భవతి కావడంతో ఆమె సోదరుడు ఇచ్చిన దరఖాస్తుపై అప్పటి ఎస్ఐ కృష్ణయ్య ప్రస్తుతం మరికల్ ఎస్సై 2 ఎఫ్ఐఆర్ జారీ చేయగా శ్రీకాంత్ రెడ్డి అప్పటి సీఐ మరికల్ ప్రస్తుతం ఎస్బీఐ నారాయణపేట నేర పరిశోధన జరిపి కోర్టులో చార్జిషీట్ వేయగా మురళి కృష్ణ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఆకుల బాలప్ప పబ్లిక్ ప్రాసిక్యూటర్, నారాయణపేట కోర్టులో వాదనలు వినిపించగా ఎస్.రాజేందర్, మరికల్ సీఐ, ధన్వాడ ఎస్సై బీ. రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారని తెలిపారు. బాలకృష్ణ ఏఎస్ఐ కోర్టులైజన అధికారి కోర్టు డ్యూటీ అధికారి విజయ్ కుమార్, రామాంజనేయులు, అరవింద్ కోర్టు డ్యూటీ అధికారులు 12 మంది సాక్షులను కోర్టులో హాజరుపరిచి, నిందితుడికి శిక్ష పడటంలో బాగా పనిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళి కృష్ణ, సీఐ లను, ఎస్ఐలను, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించారు. త్వరలో క్యాష్ రివార్డు, ప్రశంసా పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం



క్రిష్ణా : ఉద్యోగులకు బదిలీలు సహజమని రామన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికా రిగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై మహబూ బ్‌నగర్‌కు వెళుతున్న సందర్భంగా ఎంపీడీవో బీ. యశోదమ్మను సిబ్బందితో కలిసి పూలమాల శాలువాతో సన్మానించారు. మండలానికి వచ్చి కొన్ని నెలలు అయినా ఆమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



ఊట్కూర్ : మండలంలోని నిడుగుర్తి గ్రామంలో సోమవారం పశు సంవర్ధక శాఖ వైద్యులు అశోక్ మంగ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు.వ్యాక్సినేషన్‌లో భాగంగా గ్రామం లోని రైతులకు చెందిన దాదాపు 200 పశువులకు గాలికుంటు వ్యాక్సినేషన్ వేశారు. గ్రామంలో వ్యాక్సినేషన్ నిర్వహించిన పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బందికి గ్రామ రైతులు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది శ్రీకాంత్, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



క్రిష్ణా : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు,. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీ. నాగరాజ్ మాట్లాడుతూ స్వయం పరిపాలనతో నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలని విషయంలో స్వీయ అనుభవం విద్యార్థులకు తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పాత్ర పోషి ంచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజ్, రేణుక, గోపాల్, రంగారావు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఐకి ఘన సన్మానం

గట్టు : గట్టు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణని తప్పెట్ల మొర్సు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మాల, శాలువాతో ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో నర్సిములు, రంగస్వామి గౌడ్ , ఆటో పుల్లయ్య , రంగస్వామి గౌడ్ , తెలుగు నాగేంద్ర, గోవర్ధన్ గౌడ్, భప్పన్న నర్సింహులు, నైజాం గౌడ్ , ప్రభుదాస్ లోబ్బు మోస తదితరులు పాల్గొన్నారు.



16న సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16వ తేదీన జరిగే జాతీయ సమ్మెను గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు. సోమవారం రాజోలి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లక్ష్మన్న అధ్యక్షతన జరిగిన సీఐటీయూ రాజోలి మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్యోగ , కార్మికుల సమస్యలతో పాటు రైతు, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్మిక చట్టాల రద్దును ఉపసంహరించాలని, నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని, కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతులపై పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కనీస మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 200 రోజులకు పని దినాలు పెంచాలని అన్నారు. 600 రూపాయల కూలీ నిర్ణయించాలని , పట్టణ ప్రాంతాల్లో కూడా ఈ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. అంగన్వాడీ, ఆశా వర్కర్లకు పని ఒత్తిడి తగ్గించాలని, పెండింగ్ జీతాలు ,పారితోషికాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న టీఏడీఏలు ఫుడ్డు మెటీరియల్ ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 51 రద్దు చేసి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని అన్నారు. వీఆర్ఏలకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న డెలివరీ, డెత్ కేసులకు సంబంధించిన పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆటో రవాణా రంగ కార్మికులకు నెలకు ఐదువేల జీవన భృతి ఇవ్వాలని, కొత్త ట్రాన్స్పోర్ట్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మిక ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేవలం మతం ఆధారంగా పరిపాలన సాగిస్తోందని సమస్యల్లో ఉన్న ప్రజలు సంఘటితమై సమస్యలపై పోరాటం చేయకుండా ఉండేందుకు కులం మతం మనోభావాలు ముందుకు తెచ్చి ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తోందని విమర్శించారు రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడుకునేందుకు జరుగుతున్న ఈ సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు , రైతులు , వ్యవసాయ కూలీలు, ప్రజలు పాల్గొనాలని కోరారు. దేశవ్యాప్తంగా కేంద్ర, కార్మిక సంఘాలు, ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘాల ఫెడరేషన్లు , రైతు సంఘాలు, వ్యవసాయ కూలీ సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఈ సమ్మెకు రాజకీయ పార్టీలు కూడా సం పూర్ణ మద్దతు తెలుపుతున్నాయన్నారు. సమావేశం అనంతరం సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు లక్ష్మన్న, సత్తార్ భాష, నడిపన్న, పుల్లన్న అంగన్వాడీ యూనియన్ నాయకులు లక్ష్మి, జ్యోతి, శ్రీదేవి ఆశా యూనియన్ నాయకులు సుజాత, పద్మ జయంతి వీఆర్ఏల సంఘం నాయకులు లక్ష్మన్న, రామకృష్ణ , భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నరసింహులు, లబ్బరి బంగారం , ఆటో యూనియన్ నాయకులు వహీద్ భాషా, జయన్న, తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి..

కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సోమవారం పట్టణంలోని వివిధ వార్డులలో కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేసి సమ్మె ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కార్మికులు జీవనం కొనసాగించాలంటే కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు కనుగుణంగా కార్మికుల ఆదాయాలు పెరగడం లేదని, దీంతో ప్రజలు తమ ఆదాయంలో 90 శాతాన్ని విద్య వైద్యంపైనే ఖర్చు చేస్తున్నారన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడంతో అప్పుల చేసి తమ కుటుంబాలను పోషిస్తున్నారని, కార్మికుల నిజ వేతనాలు తగ్గడం వల్ల ఆదాయంలో ఎక్కువ ఖర్చు తక్కువ పొదుపు అవుతుందని, పొదుపు లేకపోవడంతో, ప్రభుత్వం నుంచి భద్రత లేకపోవడంతో కార్మికులు దుర్భరమైన జీవితాలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆదాయాలు తగ్గడంతో కార్మికుల జీవన ప్రమాణాలు తగ్గాయని అన్నారు. బడా బాబులకు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపాదన సహజ వనరులను ధారాదత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం శ్రామిక వర్గానికి మాత్రం ఉత్పత్తిలో వాటాను ఇవ్వలేకపోతున్నదని విమర్శించారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని కార్మిక ఐక్యతను చాటి కనీస వేతనాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేష్, శివ, వెంకటన్న, నరేష్,హనుమంతు రాముడు తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని ఆదుకుంటాం : జెడ్పీ చైర్‌పర్సన్



గట్టు : కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రంగాన్ని అన్నీ విధాలుగా ఆదుకుంటుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య అన్నారు. సోమవారం మండలంలోని అరగిద్ద గ్రామంలో జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య చేనేత కార్మికులను పలకరించారు. ఈ సందర్భం గా ఆమె వారు మగ్గంతో నేసిన చీరలను పరిశీలించారు. ఏ విధంగా చీరను నేస్తారు.. అందుకు అవసరమైన ముడిసరుకులు ఏమని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చేనేత కేవలం భౌతిక వృత్తే కాకుండా, కళాత్మకంగా, నైపుణ్యంతో కూడిన పని కావడంతో దీనిని నేర్చుకో వడానికి ఎక్కువ సమయం కేటాయించాల్సి ఉంటుందని అన్నారు. చేనేత కుటుంబాలే ఎక్కువగా ఈ కళను నేర్చుకుంటారన్నారు. చేనేత పనిని ఇతరులు కూడా నేర్చుకొని స్థిరపడ్డారని అన్నారు. కార్యక్ర మంలో హెచ్ డబ్ల్యు సీ ఎస్ అరగిద్ద సొసైటీ లిమిటెడ్ అరగిద్ద సొసైటీ ప్రెసిడెంట్ నర్సప్ప, సెక్రెటరీ నరసన్న, మజీద్, మాజీ సర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ హనుమన్న, మాజీ ఎంపీటీసీ అహ్మద్ అలీ, గోపాల్ రెడ్డి, యువ నాయకులు బాలకృష్ణ, వల్లి సాబ్, కృష్ణయ్య గౌడు, సద్దల పార్వతన్న, గురప్పగాళ్ల షేఫీ, అడవిల సవారీ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఊట్కూర్ : మక్తల్ పట్టణంలో ఈ నెల 19 తేదీన జరిగే బీరప్ప బండారోత్సవ కార్యక్రమానికి మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డిని సోమవారం కురువ కులస్తులు కలిసి బీరప్ప బండా రోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతి

ఊట్కూర్ : కమర్షియల్ ట్రాక్టర్ యజమానులకు ఇసుక రిచ్ దగ్గర ఉపాధి కల్పించాలని కోరుతూ ఊట్కూర్ మల్లేపల్లి కొల్లూరు గ్రామాల కమర్షియల్ ట్రాక్టర్ యజమానులు సోమవారం కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. తామంతా పేద నిరుద్యోగ కమర్షియల్ ట్రాక్టర్ యజమానులమని గ్రామాలలో చిన్నచిన్న పనులను ట్రాక్టర్ ద్వారా పనులు చేసి ఉపాధి తో జీవనోపాధి సాగిస్తున్నామని వినతిలో పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామంలో పనులు లేక ట్రాక్టర్లు కిస్తులు చెల్లిం చలేక జీవనం చాలా కష్టంగా మారిందని పేర్కొన్నారు. ప్రభుత్వ తరపున మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఇసుక రిచ్ ఏర్పాటు చేశారని, ఈ ఇసుక రిచ్ వద్ద తమకు కూడా ట్రాక్టర్ ద్వారా రవాణా ఉపాధి కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ తమపై దయవుంచి ఇసుక రిచ్ నుండి రవాణా అనుమతి కల్పించి ట్రాక్టర్‌పై ఆధారపడిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- హెడ్ కానిస్టేబుల్ చంద్రనాయక్



నర్వ: మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని హెడ్ కానిస్టేబుల్ నాయక్ సూచించారు. నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం నర్వ మండలంలోని పాతర్చేడ్ గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గ్రామస్తులకు సామాజిక అంశాలు,సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాలపై కళాబృందం సభ్యులు మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ చంద్ర నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో దొంగతనాల నిర్మూలన కు ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు చేయడానికి భయపడతారని, అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు. టు వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని, నిర్ణీత వేగంలో డ్రైవింగ్ చేయాలని, రాష్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్‌నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికాకుండా జాగ్ర త్తగా ఉండాలన్నారు. ఒకవేళ సైబర్ నేరాల గురైతే 1930 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు గంజాయి, గుట్కా, డ్రగ్స్, మద్యం వంటి వాటిని తీసుకోవడంతో శారీరక సమస్యలతో పాటు ఆర్థి కంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనీ సూచిం చా రు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రూక్య నా యక్, గ్రామస్తులు, యువకులు తదితరుల పాల్గొన్నారు.

నేడు అనుబంధ సంఘాల..
జాతీయ కార్యవర్గ సమావేశం

గట్టు : మండలంలోని ఎమ్మార్పీఎస్ , ఎన్ఎస్పీ, ఎంఎస్ఎఫ్ అన్ని సంఘాల నాయకులు హైదరాబాద్ జరిగే అనుబంధ సంఘాల జాతీయ కార్యనిర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు గట్టు ఎమ్మార్పీఎస్ నాయకులు ఏసన్న సోమవారం ప్రకటన తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ , కేంద్ర సంస్కృతిక పర్యటన శాఖ మంత్రివర్యులు కిషన్ రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న సభకు అందరు పాల్గొనాలని కోరారు.

పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు హలీంపాషా



గట్టు : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌ను పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు హలీం పాషా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడే మూత్రశాలలు లేకపోవడంతో విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా మారిందని, పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉన్న కనీసం విద్యార్థులకు సరిపడిపోయే మూత్రశాలలు లేకపోవడం దారుణం అన్నారు. విద్యార్థులు మూత్ర విసర్జన కోసం ఆరు బయట వెళ్లడం జరుగుతుందని, వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరి ంచాలని కోరారు . అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డించడంలేదని, వంట ఏజెన్సీ తో మాట్లాడి మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. పాఠశాల తరగతి గదులు చెత్తచెదారంతో నిండుకుపోయాయని, స్కావెంజర్ ఉన్న లేనట్టుగానే ఉన్నాడని విద్యార్థులు పేర్కొంటున్నారు. పాఠశాలకు నూతన భవన నిర్మాణ పనులు నత్తనడక కొనసాగుతుండడంతో పాటు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించ డం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రం ముఖ్యమంత్రికి పీడీఎస్‌యూ, పాఠశాల విద్యార్థులు లేఖరాసి పోస్టు చేశారు. కార్యక్రమంలో అప్మా మీదు, ధనుంజయ్, వికాస్, అనిల్ కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు విద్యార్థుల లేఖ



మరికల్ : మండలంలోని తీలేరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై పోస్ట్ కార్డు ద్వారా వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం లేఖ రాసి పోస్ట్ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పోస్ట్ కార్డులో వివరించారు. విద్యార్థుల వినూత్న ఆలోచనకు తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినం దించారు.

బ్రహ్మోత్సవాలకు రూ.1,00116/-ల విరాళం

నర్వ : నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని రాంపూర్ గ్రామ పరిధిలోని శరణు గురు శంకరు లింగ మహారాజ్ మఠంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు నర్వ మండల కేంద్రానికి చెందిన దళిత నాయకుడు దండు అ య్యప్ప రూ.101016/- భారీ విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఉత్సవాల సందర్భంగాఏటా నిర్వహించే ఎద్దుల బల ప్రదర్శనలో పాల్గొనే కాడెద్దుల బండలాగుడు పోటీలలో భాగంగా రెండవ రోజు ప్రథమ ప్రైజ్, ద్వితీయ ప్రైజ్, తృతీయ ప్రైజ్, విజేతలకు అందజేయడానికి రూ.1,00116/- రూపాయల నగదును విరాళంగా అందజేశారు. రాంపూర్ గ్రామం శరణు శంకర సిద్దాలింగ మహారాజ్ మఠంలో మూడు రోజుల పాటు జరగబోయే జాతర బ్రహ్మోత్సవాలకు తనవంతు సహాయంగా నగదును అందజేయడం జరిగిందనీ దండు అయ్యప్ప తెలిపారు. ఆర్థిక సహాయాన్ని అందజేసిన దండు అయ్యప్పకు బ్రహ్మోత్సవాల కమిటీ , రాంపూర్ గ్రామస్తుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

